
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్షం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
25 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 131
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ప్రభుత్వ ఉద్యోగులే
# డ్రగ్స్ సోల్జర్స్

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- టీచర్లు, రెవెన్యూ అధికారులు సైనికులకు ఛాన్స్
- డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, ఆశ, అంగన్ వాడిలతో కమిటీ
- సరికొత్త నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్
- ఇకపై డ్రగ్స్ పై ముక్కుమ్మడి పోరాటానికి శ్రీకారం



హైదరాబాద్, తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను -మిగతా 3 లో



## వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

- రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను -మిగతా 3 లో



## కాంగ్రెస్‌కు ఏటిఎంలా
# మూసీ సుందరీకరణ

- మూసీ బాధితులకు మద్దతుగా నేడు బిజెపి ధర్నా
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్, మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ -మిగతా 3 లో



## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- రూ.358 కోట్ల విడుదలకు సింగరేణికి భట్టి ఆదేశం
- గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి


హైదరాబాద్, దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన -మిగతా 3 లో

## రైతుల కోసం జైలుకు
# వెళ్లడానికి సిద్ధమే



- ఒకటి రెండేళ్లు జైలులో ఉండడాని వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

ఆదిలాబాద్ ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం -మిగతా 3 లో



## ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్, లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు -మిగతా 3 లో




## రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

- ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
- ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
- పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
- ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన

హైదరాబాద్, కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని -మిగతా 3 లో

## కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు

- 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు
- రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం
- కేంద్ర కేబినేట్ ఆమోదించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం జరుగనుండడంతో రైల్వే లైన్ మరింత దోహదపడనుంది రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో -మిగతా 3 లో

## డాక్యుమెంట్ పోయినవి

నేను అనగా వీరంశెట్టి రమాదేవి భర్త రామాంజనేయులు 14-572 శాంతినగర్ మిర్యాలగూడ పట్టణ వాసిని. ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రిజిస్ట్రేషన్ లింకు డాక్యుమెంట్స్ నెంబర్

1, 3201/2000
2, 5029/2010
3, 46/2012
4,96/2016

ఈ నాలుగు డాక్యుమెంట్స్ పోయినవి. కావున దొరికిన వారు పైన ఉన్న అడ్రస్కు తెలుపగలరు

6281564495,9160792799

# పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఒప్పందం

### సరిహద్దుల్లో భారత్, చైనా ఒప్పందంపై రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ,**
వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్- చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు

## జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించండి

### – ప్రధానితో సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ



**తరంగాలు న్యూఢిల్లీ :** జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. జమ్మూకాశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీలో పర్యటించిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని సీఎం ఒమర్ అబుల్లా ప్రధానిని కోరారు. ఇటీవల రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించినట్టు సమాచారం. ప్రధాని మోడీని కలుసుకోవ డానికి ముందు కేంద్ర హౌంమంత్రి అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హౌదా పునరుద్ధరణ అంశంపై వీరిద్దరూ చర్చించినట్టు తెలిసింది. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని కథనాలూ వెలువడ్డాయి. జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన






### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట**
వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఐకేపీ పౌర్ణమి గ్రామెక్య సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయుచర్ ఉండాలి అని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేక్యాబ్ చైర్మన్ మర్నెని రవీందర్ రావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తో పాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సొసైటీ డైరెక్టర్లు మరియు గ్రామ మండల స్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకానాలకు లైసెన్స్ తప్పనిసరి

### -జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి



**తరంగాలు హైదరాబాద్,**
నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన్న ÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్‌ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# జానపద స్వరాలు పోస్టర్ ఆవిష్కరణ...

### -ఆవిష్కరించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
జె బీ కల్చరల్ సొసైటీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓరుగల్లు జానపద స్వరాలు ఆటపాటల జాతర 2024 ను ఈనెల 27 వ తేదీన నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కళలకు కానాచి ఓరుగల్లులో జెబి కల్చరల్ సంస్థ జడల శివ 25 సంవత్సరాలుగా అనేకమంది కళాకారులను ప్రోత్సహించిందని, వరంగల్ నుండి సినీ రంగం వరకు ఈ వేదిక నుండి ఎదిగిన కళాకారులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు అనేకం చేయాలని ప్రోత్సహించారు. కళాకారులను ఆ వేదిక మీద సత్కరించడం కోసం కార్యక్రమాన్ని 27 ఆదివారం నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం ఆడిటోరియంలో కళాకారులకు కీర్తి పురస్కారాలు 2024 అందించడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు, కళాకారులు అందరు కూడా అతిథులుగా విచ్చేస్తున్నారు కావున వరంగల్ నగరంలో ఉన్నటువంటి కళాకారులు కళా రంగాన్ని ప్రోత్సహించే వాళ్ళు కళాభిమానులు ప్రేక్షకులు కూడా అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేబీ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులి గణేష్, జనగాం రాము,మధుసూదన్, భుజంగారావు, ఆలేటి శ్యాంసుందర్,తోట రవీందర్, పోలేపాక యాదగిరి, చిత్రా రాజేష్ కన్నా, గడ్డం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు



**తరంగాలుశ్రీకాకుళం,**
తుఫాను కారణంగా ఈ నెల 24, 25 తేదీల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వేశాఖ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 24న కటక్-పారాదీప్ స్పెషల్, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-ఆనంద్‌విహార్ ఎక్స్‌ప్రెస్, పూరీ-షాలీమార్, న్యూఢిల్లీ-భువనేవ్వర్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు కానున్నాయి. 25న పారాదీప్-పూరీ ఎక్స్‌ప్రెస్, చెన్నై-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, షాలీమార్-పూరీ, భద్రక్-ఖరగ్‌పూర్ స్పెషల్ రైళ్లను రద్దు చేసినట్టు ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. దానా తుఫాన్ ప్రభావంతో ఈ నెల 24, 25, 26 తేదీల్లో అటు భువనేశ్వర్, ఇటు విజయవాడ వైపు వెళ్లే 51 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు ఎటువంటి సమాచారం కావాలన్నా హెల్ప్‌లైన్ డెస్క్ సిబ్బందిని లేదా.. టోల్‌ఫ్రీ 08942- 286 213, 85912 85913 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగులే డ్రగ్స్ సోల్జర్స్

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగ దారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది

# రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే

(మొదటి తరువాయి)

ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి



నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

(మొదటి తరువాయి)

తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కున్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు.

# కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు

(మొదటి తరువాయి)

రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. బిహార్‌లో రూ.4,553 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నర్కతియాగంజ్-రక్సాల్- సీతామఢీ-దర్భంగా; సీతామఢీ-ముజఫర్‌పూర్ కారిడార్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడను

# వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

(మొదటి తరువాయి)

ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

(మొదటి తరువాయి)

సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

(మొదటి తరువాయి)

నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు ఎటిఎంలా
# మూసీ సుందరీకరణ

(మొదటి తరువాయి)

జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ÷ర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు

## పోలీసు కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తునే
# సెకండరీ గ్రేడ్ టీచర్గా ఎంపికైన రేణుక

**-ఉపాధ్యాయురాలిగా వెళ్లుచున్న సందర్భంగా సన్మానించిన సిఐ, ఎస్సై, ఎస్సై, తోటి కానిస్టేబుళ్లు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పోలీస్ స్టేషన్‌కు చెందిన డబ్ల్యూ పిసి ఎం రేణుక (4505)డిఎస్సీ -2024 కింద సూర్యపేట జిల్లాలోని సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటి) పదవికి ఎంపికయ్యారు. ఆమెను గురువారం రోజు విధుల నుంచి అధికారికంగా రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రిలీవ్ చేసినాము అని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఇన్స్పెక్టర్ పి సొలొమన్ రాజు , ఎస్హెచ్ఓ ఆత్మకూరు (ఎం) పిఎస్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె పోలీసు విభాగానికి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎం రేణుకను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఎస్సై ఎస్ కృష్ణయ్య,ఎస్సై పి సైదులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్ల హాల్టింగ్ మరియు ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాలి

**-మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి & సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు ఎంపీలు రఘురాం రెడ్డి, కడియం కావ్య మరియు ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్,రైల్ల హాల్టింగ్,కొత్త రైల్వే లైన్,రైల్వే అండర్ బ్రిడ్జిలు,ఇజ్జాత్ పాస్ మరియు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం-రప్తి సాగర్,గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్,ఏపీ ఏసీ ఎక్స్ప్రెస్,వందే భారత్ ఎక్స్ప్రెస్ మరియు కేసముద్రం రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, సాయినగర్ షిర్డీ, సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు. రద్దు చేసిన ప్యాసింజర్ రైల్లను పునరుద్ధరణ చేయాలని కోరారు.నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,శాతవాహణ ఎక్స్ప్రెస్,చార్మినార్ ఎక్స్ప్రెస్, నవజీవన్ ఎక్స్ప్రెస్,శిరిడి ఎక్స్ప్రెస్, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు.తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. డోర్నకల్ రైల్వేస్టేషన్లో పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, కోణార్క్ ఎక్స్ప్రెస్, నాగర్సోల్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ, వర్ధంతి







**తరంగాలు మిర్యాలగూడ/ప్రతినిధి**
ది 24-10-2024 న నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు ఎమ్ సి పి ఐ(యు) నిర్మాత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి సభ ఎమ్ సి పి ఐ(యు) నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన మిర్యాలగూడలో జరిగింది ఈ సందర్భంగా ఎమ్ సి పి యు ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ఎమ్ సి పి ఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ ఓంకార్ నీతి నిజాయితీ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువెత్తు రూపం అని అన్నారు కామ్రేడ్ ఓంకార్ ఆశయ సాధన కొరకు ఎమ్ సి పి ఐ(యు) కార్యకర్తలు అంతా పోరాడాలి అన్నారు సిద్ధాంతాలకు విలువలకు కిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత ఆలోచనలతో పేద మధ్య తరగతి ప్రజలను నేటి పాలకులు దోసుకుంటున్నారని ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యలపై పోరాటాలే పరిష్కార మార్గమని అన్నారు ఎర్రజెండా చేత పట్టుకొని ముక్కోని దీక్షతో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు ఎదురైన నిలబడి ముందుకు సాగిన గొప్ప నాయకుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అన్నారు కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్ సి పి ఐ(యు) కార్యకర్తలంతా ముందుకు సాగాలని అన్నారు నవంబర్ 7వ తేదీన హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఎం సి పి ఐ(యు) ఆర్ ఎం పి ఐ జాతీయ కమిటీల ఆధ్వర్యంలో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో ఎమ్ సి పి ఐ(యు) జిల్లా నాయకులు జ్యోతి భరత్ కిరణ్ చంద్రకళ ఆశీర్వాదం వీరయ్య ఉప్పలమ్మ మల్లేష్ రవి హరీష్ ప్రశాంత్ మురళి సైదమ్మ కరుణ సందీప్ అనసూర్య సాలమ్మ శీను తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు అండగా...

**ఎమ్మెల్యే-లక్ష్మారెడ్డి**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి, మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలని అధికారులతో కలిసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము. రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు. అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బీసీ ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది

**జాజుల లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులపైనే నిరాధారమైన ఆరోపణలు చేస్తు టార్గెట్ చేస్తూన్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆ పార్టీ,ఈ పార్టీ అనే తేడా లేకుండా బీసీలనే వేధింపులకు గురి చేస్తున్నాయని,ఈడీ పేరుతో బలహీన వర్గాలకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.నీతి,నిజాయితి, నిబద్ధత గల సీనియర్ అధికారిపై ఆరోపణలకు గురిచేస్తూ ఈవిధంగా వేదిస్తు వారి యొక్క మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం భావ్యం కాదని అన్నారు.అంతేగాకుండా ఐఏస్,ఐపిఎస్ అధికారుల పోస్టింగుల విశయంలో కూడా కుల వివక్ష కొనసాగుతుందనీ వెనుకబడిన వర్గాల ఐఏఎస్,ఐపిఎస్ పోస్టింగ్ ల కేటాయింపుల్లో ప్రాధాన్యత లేని,లూప్ లైన్ పోస్ట్ ల్లో ఉంచుతున్నారు. కేవలం రెండు,మూడు కులాలకే ప్రాధాన్యతనిస్తూ మిగితా కులాలను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. సామాజిక న్యాయం పాటించి బీసీలకు ప్రాధాన్యత గల పోస్టులు కేటాయించాలని లింగంగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఏం.డి ఫారూఖ్, శేఖర్, సైదులు, రవి తదతరులు పాల్గొన్నారు.

## రాజు యాదవ్ కవర్ సాంగ్ ను ఆదరించండి..

**-మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి**



**తరంగాలు/ పరకాల**
రాజు యాదవ్ కవరేజ్ సాంగును ప్రేక్షకులు అందరూ ఆదరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీలోని క్యాంటీన్ దగ్గర రాజు యాదవ్ కవరేజ్ సాంగ్ వాల్ పోస్టర్స్ ను ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రేక్షకులు అందరూ కూడా రాజు యాదవ్ కవరేజ్ సాంగ్ ని ఆదరించాలన్నారు. ఈ పాటతో తొలి పరిచయం అవుతున్న హేమంత్ (చెర్రీ) ఆశీర్వదించి గుర్తించాలన్నారు. చిన్న చిన్న ఆర్టిస్టులను కూడా గుర్తించి వారిని పైకి తీసుకువచ్చే బాధ్యత కూడా ప్రేక్షకుల పైన ఉంది అన్నారు. వారు తమ టాలెంట్ నమ్ముకుని వివిధ రంగాలలో నటిస్తూ వారి యొక్క సత్తా చాటుతున్నారు అని అన్నారు. కావున ప్రేక్షకులు అందరూ కూడా ఈ యొక్క రాజు యాదవ్ కవరేజ్ సాంగ్ ను ఆదరించాలని మనస్ఫూర్తిగా ప్రేక్షకులు అందరినీ కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ యొక్క పాట చిత్రీకరణకు డైరెక్షన్ దీపక్ నాని , ప్రొడ్యూసర్ హేమంత్, కొరియోగ్రాఫర్ ప్రేమ్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ రాజు మామిడి, డాన్సర్లు గా సాయితేజ, యశ్వంత్, ప్రోత్సాహకులుగా, స్టాలిన్, కుమార్, వినయ్, అరుణ్, కార్తీక్, చిత్రీకరించడానికి పని చేశారని వారు తెలిపారు.

## కేసముద్రం మండల కేంద్రంలో ఏ ఎల్ ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి.

**-సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ డిమాండ్**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, గొడిశాల వెంకన్న మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అనేక రంగాల వేలాది కార్మికులతో విలసిల్లుతున్న కేసముద్రం మండల కేంద్రంలో తక్షణమే సహాయ కార్మిక అధికారి (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ) ఏ ఎల్ ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కార్మిక సంక్షేమ కార్యాలయం దీనికి సంబంధించిన కార్యాలయం దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో తొర్రూర్ లో ఉండడం మూలాన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పై అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తక్షణ చర్యలు చేపట్టి కేసముద్రం మండల కేంద్రంలో,ఏ ఎల్ వో ఆఫీసును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మోడం వెంకటేశ్వర్లు,చాగంటి కిషన్,బొబ్బల యాకుబ్ రెడ్డి,తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర, నీరు టీ జలంధర్,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI.TELTEL/2022/83463

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో సెమినార్

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం బంజారాహిల్స్ లోని శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తేదీ: 21-10-2024 నుండి తేదీ: 27-10-2024 వరకు వారోత్సవాలు ఉన్నాయని మొబైల్ వాడకం అనే టాపిక్ పైన వ్యాసరచన పోటీలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని అలా వాడకూడదని, వాటి వల్ల వచ్చే లాభాలను మరియు నష్టాలను వివరంగా తెలియజేశారు. భువనగిరి పట్టణ టౌన్ ఎస్ఐ బి కుమారస్వామి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు



సమయపాలన పాటించి తల్లిదండ్రులకు కళాశాలకు సహకరించాలని కోరారు. సామాజిక కార్యకర్త మరియు లుంబిని గ్రూపు విద్యాసంస్థల అడ్వైజర్ బాలేశ్వర్ మాట్లాడుతూ మొబైల్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని నేను స్మార్ట్ ఫోన్ వినియోగించనని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని ఏ విషయం నైనా సరళంగా ముగించాలని, సుదీర్ఘంగా మాట్లాడితే ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి అధ్యాపకులు యాకూబ్, రామకృష్ణ, వీరయ్య, శ్రీకాంత్, మల్లేష్, మోయిన్, శ్యాం కుమార్, నాగ మల్లేష్, అశోక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ నాయకుడు, ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ లను మర్యాదపూర్వకంగా కలిసిన

**-నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్...**



**తరంగాలు/ పరకాల**

గురువారం బంజారాహిల్స్ లోని తాజ్ డక్కన్ హోటల్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు మెహెరోలియా సురేందర్ ని, అల్ ఇండియా సాఫయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోద రామకృష్ణ పరకాల నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కలసి పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ కార్యక్రమం లో వాల్మీకి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ వాల్మీకి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. విజయ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు సందీప్, పరకాల నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి, పరకాల మండల మరియు పట్టణ అధ్యక్షుడు గడ్డం శివ కుమార్, పరకాల పట్టణ రొండో వార్డ్ కోఆర్డినేటర్ బొచ్చు జెమిని, ఆత్మకూర్ మండల కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, గీసుగొండ మండల కోఆర్డినేటర్ కేపీ పవన్,15వ డివిజన్ కోఆర్డినేటర్ శరత్, 17వ డివిజన్ కోఆర్డినేటర్ రంజిత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా హజ్రత్ గఫ్ఫార్ ఖాద్రి రూహి బియాబాని గంధం ఊరేగింపు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా,హాజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఊర్ఫ్ బియబాని 45వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6,గంటలకు ఖాజి మొహల్ల దర్గా సజ్జద నషీన్ ఆంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్దలతో గంధం ఊరేగింపు దప్పు,వాయి ద్యాలతో రఫాయి,ఫఖీర్ విన్యాసాలతో నాతే షరీఫ్ పఠిస్తు,ప్రారంభమై సమద్, చౌరస్తా జలీల్ పుర మీదుగా, హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు.రాత్రి 8 గంటలకు, సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి,ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ అబ్దుల్ సమీ, ఎండీ అఫ్జల్ బియాబాని, ఎండీ ఇఫ్తేఖార్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండీ శానూర్ ,నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**

మండల కేంద్రంలో ఇల్లందుల ఐలయ్య , ఇల్లందుల బొందమ్మ ఇటీవల మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వడ్డెగూడెం లోని ఇండ్లకు వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఐలయ్య కుటుంబానికి బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీసీ కన్వీనర్ కుమార్, మండల ఇన్చార్జి మహేందర్ రెడ్డి, మాజీ కోఫ్షన్ నజీర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్లు,రాజకుమార్,వరుణ్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్,అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి .

**జిల్లెల్ల మురళి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి**



**తరంగాలు/ పరకాల**

ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు నదునూరి రఘు మాదిగ అధ్యక్షతన, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎల్లుండి జరగబోయే మాదిగల ధర్మ యుద్ధ మహాసభ హనుమకొండలోని డి కన్వెన్షన్ హాల్లో సమావేశం జరుగును. మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొననున్నారు. కావున మాదిగ మరియు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోయిల లక్ష్మణ్ మాదిగ, వినోద్ మాదిగ, పైడి మాదిగ, గెలుపుల గణేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, ప్రవీణ్, గణేష్ మాదిగ, హర్షం చిన్న, ప్రవీణ్ మాదిగ, రాజేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని గుండ్రెడ్డి గూడెం గ్రామంలో గుండ్రెడ్డి నాగిరెడ్డి మూడెకరాల వరి పంట అకాల వర్షాలకు నేల వాలింది. ముఖ్యంగా చేతికొచ్చిన వరి పంట రైతుల లోగిళ్ళలో సిరులు కురిపియ్యాల్సిన ధాన్యం అకాల వర్షాల దెబ్బకు తీరని వేతలు మిగులుస్తున్నాయి. చేతికి వచ్చిన పంట గాలివానకు నేల వాలి అన్నదాత ఆశలను ఆవిరి చేస్తుంది వేలకు వేలు పెట్టిన పెట్టుబడులు బూడిదలో పోసినట్టు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది కోతకు సిద్ధంగా ఉన్న వరి పైరులన్నీ నేల వాలి రైతు కంట కన్నీరు పెట్టిస్తుంది. కోతకు సిద్ధంగా ఉన్నా వరి పైరులు నేల వాడడంతో వరి కోయడం సవాలుగా మారింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సంబంధిత అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్**



**తరంగాలు/ నడికూడ**

హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామ వాస్తువులు కోడెపాక ఐలయ్య 45 నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించినారు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జుంకాజువా కుమారస్వామి, తలగంప రాజు, కోడెపాక ఐలయ్య, బుర్ర సురేందర్, పాడి వివేక్ రెడ్డి, గుర్రాల సాంబ రెడ్డి, నాగూర్ల శ్రీనివాసరావు, తిప్పర్తి తిరుపతి రెడ్డి, కోడెపాక రాజమౌళి, జన్ను స్వామి, బుర్ర రఘు కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



రుద్రారం గ్రామానికి చెందిన నల్లగంతుల ఎల్లయ్య(వయసు 40), తండ్రి సోమయ్య వృత్తి కూలి, కులం చాకలి, గురువారం ఉదయం 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన రత్నమాల పొలంలో కౌలుకు పని చేస్తూ విద్యుత్ మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఎల్లయ్యను వెంటనే మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ కు తరలించగా, డాక్టర్లు ఆయనను పరిశీలించి మరణించినట్లు ప్రకటించారు. తరువాత మృతదేహాన్ని మిర్యాలగూడ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనపై మృతుని భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని, దర్యాప్తు ప్రారంభమైందని పోలీసులు తెలియజేశారు. మృతుని కుటుంబంలో భార్య రేణుకతో పాటు ఇద్దరు కుమార్తెలు స్వప్న (వివాహం అయినది) మరియు స్వాతి (15 ఏళ్లు) ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## తుంగతుర్తి ప్రజల తీర్పు మరచిన గాదరి కిషోర్ వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి

**పోలగాని వెంకటేష్ గౌడ్ హెచ్చరిక**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**




నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చేసిన వ్యాఖ్యల వెంటనే ఉపసంహరించుకోవాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. తుంగతుర్తి ప్రజలు 50 వేల ఓట్లతో గాదరి కిషోర్‌ను ఓడించినా అతనికి ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి నాయకులపై ఇలాంటి విమర్శలు మరోసారి చేస్తే, తుంగతుర్తిలో తిరగనివ్వబోమని స్పష్టం చేశారు. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాను పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తున్నారు. అతని కృషి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అసహ్యంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి ప్రజల మనోభావాలను గౌరవిస్తుందని అన్నారు.

## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్యకు మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి సంతాపం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మరియు ప్రెస్ ఫోటోగ్రాఫర్ పాడిశెట్టి నాగయ్య (42) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందారు. ఆయన అకాల మరణం గ్రామ ప్రజలను, ప్రెస్ వర్గాలను తీవ్ర విచారంలో ముంచింది. ఈ విషాద వార్త తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి నాగయ్య పార్థివదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు పరామర్శ విజయసింహారెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ధైర్యం చెప్పారు. ఫోటోగ్రాఫర్ గా, ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా గ్రామంలో, బహిరంగ కార్యక్రమాలలో విశేష సేవలందించిన నాగయ్యకు పూసిన సేవల నేపథ్యంలో, ఆయన కుటుంబానికి అన్నివిధాలా సహాయం చేయడానికే తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ సర్పంచ్ చిమట పద్మ మదార్, బిఆర్ఎస్ నాయకులు చెలిమెల పద్మయ్య, నల్లమేకల వెంకులు, లింగంపల్లి రాము, చల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొని, తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.నాగయ్య మరణం ప్రెస్ వర్గాలను కూడా శోకంలో ముంచింది. ఒక ఫోటోగ్రాఫర్ గా మాత్రమే కాకుండా, ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా ఆయన చేసిన కృషి అపారమైనది. గ్రామస్తులు, మీడియా వర్గాలు అతని సేవలను గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## బకాయిలు విడుదల చేసినప్పటికీ విద్యార్థులతో ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు చేపిస్తున్న ఆందోళన విరమించుకోవాలి

**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చెయ్యడాన్ని మానుకోవాలి పోత్నక్ ప్రమోద్ కుమార్**



**తరంగాలు, ఆలేరు, ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణంలో జాగృతి డిగ్రీ&పీజీ కళాశాల ముందు పట్టణ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రవేట్ కళాశాల యజమాన్యాలారా మీరు చేస్తున్న రాజకీయాలు మానుకోండి, మీస్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థులను రోడ్లపైకి పంపకండి-విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి బిఆర్ఎస్ పార్టీ నాయకుల డైరెక్షన్ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం మానుకోండి అని నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి పది నెలలు గడచిన రోజులలోనే గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుండి 2023 సంవత్సరం వరకు వందల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్న వాటిని అన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కాలేజ్ యజమాన్యాల విన్నతులను స్వీకరించి వాళ్ల నష్టపోకుండా సకాలంలో బకాయిలు విడుదల చేస్తామని చెప్పి 5-10-2024 తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ ఇంటర్ కళాశాల బకాయిలను జీవో నెంబర్ 1320/23-24 బడ్జెట్ ఎస్టిమేషన్ ప్రకారం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ రూ 1502.83.36.000 బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ హెచ్ ఓ డి ఆర్డర్ విడుదల చేయడం జరిగింది. ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు ఉద్యమాలు చేయడం స్వాగతిస్తాం కానీ విద్యార్థులను తల్లిదండ్రులను విద్యాసంస్థలను బంద్ పెట్టి కృత్రిమ ఉద్యమాన్ని విద్యార్థుల సంఘాలతో లోపాయికారంగా ఒప్పందం చేసుకొని బిఆర్ఎస్ నేతలు కేటీఆర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి డైరెక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని అ ప్రతిష్ట పాలు చేయడం కోసం విద్యార్థులను రోడ్లపైకి తీసుకురావడాన్నీ కలెక్టర్ కార్యాలయాలను మరియు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ముట్టడించడాన్ని అందులో విద్యార్థులను ఉసిగొలిపి విద్యార్థులను రోడ్లపైకి తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా ఉద్యమాలకు మేము వ్యతిరేకం కాదు ప్రభుత్వము ప్రైవేటు కళాశాల యజమాన్యాల వినతులను స్వీకరించి వాళ్ళ నష్టపోకుండా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఉన్న పాత బకాయిలను విడుదల చేసినప్పటికీ మరియు మెస్ చార్జీలను పెంచినప్పటికీ కావలసికొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేట్ కళాశాలను ఏర్పాటు చేసుకున్న వారు నేడు ఈ ఉద్యమాలకు రూపకల్పన చేస్తున్నారని ఈ ఉద్యమాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడాన్ని మానుకోవాలని మీరు విద్యార్థులలో ఫీజుల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను మానసిక శోభ పెడుతున్న దానిని మీ కళాశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు వసతులు ఉన్నాయా? ప్రైవేట్ కళాశాల యజమాన్యాల రా ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోవాలి ఇదేవిధంగా కొనసాగినట్లయితే యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ప్రజాస్వామ్య రీతిలో ప్రైవేట్ కళాశాల యజమాన్యాల అవకతవకల విద్యార్థుల ఫీజుల వేధింపుల పట్ల కచ్చితంగా ప్రజా ఉద్యమం నిర్మాణం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధానకార్యదర్శి సిరిపంగ చందు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మసూద్ ప్రమోద్ వరుణ్ సాయి నితీష్ శివ సాయి మణికంత వరుణ్ తేజ రాజేష్ ఉదయ్ కిరణ్ యశ్వంత్ శివ ఉపేందర్ భాస్కర్ దినేష్ రాహుల్ మాధవరెడ్డి సిద్దు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తో ప్రతి పక్షాల వ్యతిరేక ప్రచారాలను తిప్పికొట్టాలి...





**-నియోజకవర్గం కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి...**

**తరంగాలు/ పరకాల**

గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లోని ప్రకాష్ హాల్ లో సోషల్ మీడియా, టిజీటిఎస్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ సోషల్ మీడియా చైర్ పర్సన్ సుప్రియ శ్రీనేట్, ఏఐసీసీ కోఆర్డినేటర్ రుచిత, ఏఐసీసీ సోషల్ మీడియా కన్వినర్ రూతువీర్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి, ప్రోఫెసర్ నాగేశ్వర్ రావు, స్టేట్ మీడియా ఇంచార్జి పట్టెం నవీన్ పాల్గొన్నారు. పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గం నుంచి వివిధ మండలలా మరియు డివిజన్ కోఆర్డినేటర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి మాట్లాడుతూ. పథకాల పట్ల అవగాహన పెంచుకుని ప్రచారం చేయడంతోపాటు ఎప్పటికప్పుడు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని సూచించారు. ఇంకా దూకుడుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు, ప్రధాన మీడియా ఫ్లాట్ఫాంను బాగా వాడుకుని ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సోషల్ మీడియా అన్ని రకాల ఫ్లాట్? ఫామ్లను ఉపయోగించుకుని కాంగ్రెస్, ప్రభుత్వ అనుకూల ప్రచారం చేస్తూ ప్రతిపక్ష పార్టీల వ్యతిరేక ప్రచారాలు తిప్పికొట్టాలని వివరించారు, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది అని, రాబోయే ప్రతి ఒక్క ఎన్నికకు సిద్ధంగా ఉండాలని అన్నారు, ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు..ఈ కార్యక్రమంలో పరకాల మండల మరియు పట్టణ కోఆర్డినేటర్ గడ్డం శివ కుమార్, ఆత్మకూర్ మండల కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, గీసుగొండ మండలం కోఆర్డినేటర్ పవన్, పరకాల పట్టణ రొండువ వార్డ్ కోఆర్డినేటర్ బొచ్చు జెమిని,15 డివిజన్ కోఆర్డినేటర్ శరత్ చంద్ర, 16వ డివిజన్ కోఆర్డినేటర్ ఉదయ్, 17వ డివిజన్ కోఆర్డినేటర్ రంజిత్ మరియు గ్రామా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు...

## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన..

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామం సమీపంలో 17వ తేదీన అవంతిపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పాడిశెట్టి నాగయ్య (40) బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే హైదరాబాద్కు చికిత్స నిమిత్తం తరలించినప్పటికీ, బుధవారం ఉదయం చికిత్స పొందుతూ ఆయన మరణించారు. వృత్తిపరంగా ఫోటోగ్రాఫర్ గా సేవలు అందిస్తున్న నాగయ్య ప్రెస్ ఫోటోగ్రాఫర్ గానూ విశేషంగా సేవలందించారు. ఆయన అకాల మరణం పలువురిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.నాగయ్య మృతదేహానికి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) తమ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నాగయ్య సాధారణ జీవనంలో ఉన్నా ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా తన సేవలను అందించారు. ఆయన మరణం మిర్యాలగూడ ప్రెస్ సమాజానికి తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు.ఈ ఘటనలో మీడియా సంఘాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నాగయ్య సేవలను స్మరించారు.

## యువకులకు వలపు వల.

**-మందమర్రి లో అరెస్టు అయిన దంపతులు**

**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం. మందమర్రి యాపల్ ఏరియాకు చెందిన ఒక యువకుడికి ఈ సంవత్సరం మార్చి నెలలో ఒక గుర్తు తెలియని నెంబర్ నుండి ఫోన్ రాగా అతను లిఫ్ట్ చేశాడు. ఒక ఆడ వ్యక్తి చనువుగా ఫోన్లో మాట్లాడగా నమ్మిన యువకుడు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత కొన్ని రోజులకు తన కొడుకు ఆసుపత్రిలో ఉన్నాడు అని మాయమాటలు చెబుతూ ఆ యువతి తనకు డబ్బు అవసరం ఉందని మళ్లీ ఇస్తానని నమ్మించి ఫోన్ పే ద్వారా పలుదపాలుగా 4600 రూపాయలను ఆమె అకౌంట్లోకి వేయించుకున్నది. ఆ యువకునితో చనువు పెంచుకొనుటకు తన ఫోటోలను కూడా పంపించి ఆ సంబంధాన్ని కొనసాగించింది.ఆమెను తన డబ్బులు ఇవ్వమని గట్టిగా అడిగినందుకు, ఆ యువతి అట్టి వ్యక్తి నెంబర్ను బ్లాక్ చేయగా, అ మహిళ యొక్క ప్రియుడు



మందమర్రి కి చెందిన ఆ యువకుడికి ఫోన్ చేసి మళ్లీ ఆమెకు ఫోన్ చేస్తే పోలీసులకు పట్టిస్తానని, కేసులు పెట్టిస్తానని బెదిరించాడు, కేసు పెట్టకుండా ఉండాలంటే మళ్ళీ డబ్బులు కావాలని డిమాండ్ చేశాడు, అందుకు భయపడిన యువకుడు ఫలుదపాలుగా మళ్లీ 85 వేల రూపాయల వరకు వారు చెప్పిన నెంబర్లకు ఫోన్ పే చేశాడు. అయినా కూడా ఇంకా అధిక మొత్తంలో డబ్బులు కావాలని డిమాండ్ చేయగా,మోసపోయానని గ్రహించిన యువకుడు సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశాడు ఇట్టి సంఘటనపై మందమర్రి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 120/2024 కేసు నమోదు చేశారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్, ఐజి ఐపీఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్.ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్. పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేసి పోలీసుల కన్నుగప్పి తప్పించుకుని తిరుగుతున్న జంటను ఈరోజు మందమర్రి పోలీసులు పట్టుకున్నారు. ఈ విధంగా ఈ జంట చాలా మందిని మాయమాటలు చెబుతూ మోసం చేశారని తెలిసింది, కానీ ఎవరుకూడ ఫిర్యాదు ఇవ్వడానికి వెనుకంజ వేశారని, విధంగా మోసపోయిన వారు ఎవరు ఉన్నా కూడా ధైర్యంగా వచ్చి సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా గాని పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీస్ వారు సూచించారు. ఇట్టి నేరస్థులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మందమర్రి సిఐ, ఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్ అజయ్, రాము మరియు మహిళ హెూం గార్డ్ ఉమ. లను బెల్లంపల్లి ఏసిపి. అభినందించారు.

## మఠంపల్లి ప్రెస్ క్లబ్ కమిటి ఎన్నిక

**అధ్యక్షులుగా దేవపంగు బాబు**



**తరంగాలు మఠంపల్లి ప్రతినిధి**

మఠంపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక గురువారం శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు గా దేవపంగు బాబు ఎన్నుకోవడం జరిగిందిఉపాధ్యక్షుడు ఆవుల సైదులు ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి అధికార ప్రతినిధి దేవపంగు మంగయ్య తరంగాలు జిల్లా బ్యూరో కార్యదర్శి శంకర్ నాయక్ కోశాధికారి నంద్యాల విద్యాసాగర్ రెడ్డి కార్యవర్గ సభ్యుడు సౌదాసత్ పాండు నాయక్ ఎన్నిక కావడం జరిగింది.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** 26 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేలో దీపావళి కానుకగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ- రెగ్యులర్/ మినిమం టైం స్కేల్ ప్రకటన చేయకపోతే సమ్మె నోటీసు జారీ చేస్తామని తెలంగాణ సమగ్ర శిక్ష ఎంఆర్సి మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13/09/2023 న టిపిసిసి అధ్యక్షులు హోదాలో హన్మకొండ లో పాల్గొని సమగ్ర శిక్షా ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల (30) రోజులలో రెగ్యులర్ చేస్తామని,బేసిక్ పే (మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అలాగే నవంబర్ -18/2023న మీడియా ముఖంగా,ట్విట్టర్ ముఖం గా సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాము అని హామీ ఇచ్చారని తెలిపారు.అయితే సిఎం & ప్రభుత్వ మంత్రులు అందరిని గత 10 నెలల్లో అనేక సార్లు కలిసి న్యాయం చెయ్యాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వి , ఐనా ప్రభుత్వం చిల్లి గవ్వ ఇవ్వకుండా మరణంలో కూడా న్యాయం జరగలేదన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారిని నిర్ధాక్ష్యన్యంగా 100 పైన ఉద్యోగులను తొలగించారని,రిటైర్మెంట్ ఇవ్వలేదన్నారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లు చేశారు. 1)సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. లేదా విద్యాశాఖ లో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలి 2)తక్షణమే బేసిక్ పే (మినిమం టైం స్కేల్)అమలు చేయాలి. 3) ఆరోగ్య బీమా కొరకు 10లక్షలు, జీవిత బీమా కొరకు 10 లక్షలు, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 4) విద్యాశాఖ నోటిఫికేషన్ లో వేహిటేజ్ కల్పించాలి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి....





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..**

**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం ఐనవోలు మండలం నందనం గ్రామంలో నందనం గ్రామ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320,కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి



రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రవాణ, హమాలీలు,గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.అనంతరం ప్యాక్స్ ద్వారా రైతుకు ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేయగా టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు తో కలిసి ఎమ్మెల్యే రైతుకు చెక్కు అందజేశారు.అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేక్యాబ్ చైర్మన్ మర్నెని రవీందర్ రావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సంపత్ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యూత్ నాయకులు భానుప్రసాద్,యూత్ అధ్యక్షులు మరుపట్ల రాజారాం తో పాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,సొసైటీ డైరెక్టర్లు,గ్రామ మండల స్థాయి నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు,ఎమ్మార్వో నోడల్ అధికారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో విద్యాసామర్ధ్యాలు పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/** విద్యార్థులలో విద్యా సామర్ధ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100% కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు తగు ప్రణాళికలు రచించుకుని వాటిని సమర్థవంతంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టామని దీనికోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు విడుదల చేశామని, వీటిని పాఠశాల పరిశుభ్రత కొరకు అలాగే దానికి సంబంధించిన సామాన్లు కొనుగోలుకు మాత్రమే వినియోగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ పనులను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి





పరీక్షలకు సమాయత్వం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశాలల్లో ఔషధ మొక్కలు అలాగే అవసరమైనటువంటి ఇతర మొక్కలను ఏర్పాటు చేయటానికి ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్వరలో పాఠశాల వ్యవసాయం అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని దానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఇంటి వద్ద రాత పనిని ప్రోత్సహించిన కొరకు వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని ఈ నోటు పుస్తకాలు ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశం మీద జిల్లా రిసోర్స్ గ్రూప్ పని చేసిందని వాటిని సమర్థవంతంగా వినియోగింప చేయటం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఆయా తరగతికి సంబంధించిన మౌలిక భాష మరియు మిడత సామర్ధ్యాలను అభివృద్ధి చేసి జిల్లాలో మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధించాలని అందుకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు జిల్లా నుండి అప్పనసరిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, ప్రభుత్వ పరిష్కల సహాయ కమిషనర్ మాధవరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుబ్లేడు గ్రామాన్ని సందర్శించిన

**ఐఎఎస్,ఐపిఎస్ శిక్షణ బృందం**





**తరంగాలు/పాలేరు ఆర్సీ:** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోష్టాఫీసు మరియు బ్యాంకు లను గురువారం శిక్షణా ఐఏఎస్ ,ఐపిఎస్ లు సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జనన,మరణ, వివాహ రిజిష్టర్ లను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్షలు, మందులు పంపిణీ,ఇన్ పేషంట్ వార్డులో పర్యటించి అక్కడి సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టల్ శాఖ కార్యాలయం నందు అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఏపిజివిబి బ్యాంక్ నందు ఖాతాలు, లోన్స్ వివరాలను బ్రాంచి మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, పి.హెచ్.సి.వైద్యురాలు వసుంధర, ఉపాధి హామీ ఏపిఓ కె.నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, బి.సురేష్, ఐకెపి సిసి బి.నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్నటువంటి సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పూర్తి చేయాలి

**-సిపిఐ డిమాండ్**





**తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ సమావేశం కామ్రేడ్ పగిడి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను వెంటనే పూర్తిచేయాలని అండర్ డ్రైనేజీలు లేక మురుగు నీరు అంత రోడ్డుపయికి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, అకాల వర్షాల కారణంగా బజార్లు నీటి గుంతల మయమయి దోమలు ఈగలతో గ్రామాలలో ప్రజలకు వైరల్ విష జ్వరాలు వెదజల్లుతున్నాయి వెంటనే బ్లీచింగ్ పౌడర్,దోమల మందు,గడ్డి మందులు పిచికారి చెయ్యాలి వీధి దీపాలను ఎప్పటికప్పుడు వేయించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించాలి వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మేడి దేవేందర్ సిపిఐ మండల సమితి సభ్యులు సుద్దాల సాయికుమార్ బుర్ర మల్లేశం సిపిఐ సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య చిలకమర్రి నారాయణ గుడ్డేటి ఐలయ్య గుడ్డటి యాదయ్య గోగు రమేష్ సంఘీ కృష్ణ నూకల ఉదేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతకు నిదర్శనం సకల ఉద్యోగుల సమారాధన...

**విజయవంతం చేయాలి...**

**మెడికల్ సుపరింటెండెంట్ డాక్టర్ కృపాఉష...**





**తరంగాలు/పాలేరు ఆర్సీ:** సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజివివిపి హాస్పిటల్ మెడికల్ సుపరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. గురువారం తిరుమలాయపాలెం టి జి వి వి పి హాస్పిటల్ లో నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా నిర్వహించే వనసమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక కరపత్రాన్ని మెడికల్ సూపరింటెండెట్ కృపాఉష ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూపరింటెండెట్ మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రతీ ఉద్యిగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, టి ఎన్ జి ఒక ఎస్ నాయకులు జడ్ ఎస్ జయపాల్,బుసా చంద్రశేఖర్,బిట్టా ప్రవీణ్,హెడ్ నర్స్ దయమణి,విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య,రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్,కొప్పుల దిలీప్, దూప్సింగ్,స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత,ఝాన్సీ,ఫార్మాసిస్ట్ సుధాకర్.ఎం పి డి ఓ,తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ,ఆర్ ఐ ఏ లక్ష్మన్,వీరయ్య, సహాయకురాలు లాహిరి, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు అనే గీత కార్మికుడు గురువారం మల్లంపల్లి గ్రామ తాటి వనం లో వృత్తిలో బాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడటం జరిగింది. ఇది గమనించిన సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు లో వరంగల్ లోని ఎంజిఎం కు తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేరాలు గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ చేరాలు గౌడ్ కు సంబందించిన వివరాలు బీసీ కార్పొరేషన్,అబ్కారీ శాఖ కు పంపించడం జరుగుతుందని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విదంగా తాటి చెట్ల పై నుంచి పడి గాయపడిన, శాశ్వతంగా వికలాంగులైన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని, గీత కార్పొరేషన్ కు చైర్మన్ తో పాలక మండలిని నియమించాలని, గాయపడిన చేరాలు గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోమల్లం పల్లి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్, గడ్డమీది ఐలయ్య గౌడ్,గడ్డమీది అశ్విన్ గౌడ్,అన్వేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ లీజుకు అనుమతి ఇవ్వద్దని డిసిపికి వినతి



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామ పరిధిలో గల మణిగండ్లగుట్ట మైనింగ్ కు ప్రభుత్వం,అనుమతులు ఇవ్వద్దని గ్రామ యువకులు గురువారం డిసిపి రాజేష్ చంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిధిలో గల సర్వేనెంబర్ 580 లో మణిగండ్ల గుట్టపై క్వార్ట్ మైన్ ఏర్పాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,దీంతో పర్యావరణకు ముప్పు వాటిల్లుతుందని,గొర్రెల పెంపకం దారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని, అరుదైన వృక్ష,జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని,కావున ఇక్కడ క్వార్జ్ మైన్ ఏర్పాటు చేయద్దని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వగాని శ్రీహరి,జువ్వగాని సుమన్,నల్లమాస దయాకర్,జువ్వగాని శ్రీకాంత్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

**-యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ జిల్లా కేంద్రంలో యూఎస్ఎఫ్ఐ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సామాజిక వేత రిటైర్డ్ టీచర్ అరుణ్ కుమార్ హాజరయ్యారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు.అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పై ఆధారపడి డిగ్రీ,పీజీ,జూనియర్ కళాశాలు నడుపుతున్నారు. వేలాదిమంది ఉపాధ్యాయులు దీన్ని జీవన ఆధారంగా చేసుకొని ఉన్నారు. దీనివల్ల అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ జూనియర్ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని అన్నారు.వారు సామాజిక స్పృహతో పని చేస్తున్న వారిపై కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు. విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే స్థితి ఏర్పడిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయడం లేదు అని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను పెండింగ్ లో ఉంది.తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలతో చర్చలు జరిపి వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఉన్నారు. గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులు చూస్తూ ఊరుకోరని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి,మాదం తిరుపతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు మా లోతు రాజేష్ నాయక్, మధు, సూరి,సహాయ కార్యదర్శి రంగస్వామి, గణేష్, తిరుపతి జిల్లా నాయకత్వం పాల్గొన్నారు.

# అక్టోబర్ 27న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

**-10వ తరగతి విద్యార్థులకు 150 కోట్ల స్కాలర్షిప్,2 కోట్ల ప్రైజ్ మనీ**

**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ చైర్మన్ మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ లో అక్టోబర్ 27న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ ఈ సందర్భంగా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 27 న హన్మకొండ,నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్ నందు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎగ్జామ్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హెడ్ సెంటర్ కోటా రాజస్థాన్ వారు నిర్వహిస్తున్నారని ఈ ఎగ్జామ్స్ లో దేశ వ్యాప్తంగా ప్రతిభ కనపరచిన వారికోసం రూ. 150 కోట్లు స్కాలర్షిప్,రూ. 2 కోట్ల ప్రైజ్ మనీ,500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందివ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ వరంగల్ సెంటర్ నుండి ఐదుగురు విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య,ఐదుగురు విద్యార్థులకు 50% ఫీజు లో రాయితీ తో మొత్తం రూ.18 లక్షలు స్కాలర్షిప్ తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ల్యాప్ టాప్ రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ట్యాబ్లేట్ దాదాపు రూ. ఒక లక్ష రూపాయల విలువగల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.ఈ టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ ఈ ఆదివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుంది అని,10వ తరగతి లోని ఫిజిక్స్,కెమిస్ట్రీ, మాథ్స్,బయో సైన్స్,మెంటల్ ఎబిలిటీ సెలబస్ మీద 31 క్వశ్చన్స్ తో 124 మార్క్స్ లకు ఈ ఎగ్జామ్ ఉంటుంది అని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మిగత వివరాల కోసం హన్మకొండ, నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ లో గాని లేదా ఈ క్రింద సెల్ నెంబర్ లకు గాని 9703000850/51/52 ఫోన్ చేసి ఫ్రీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్,మోషన్ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి.మురళి, మార్కెటింగ్ మేనేజర్ శనిగరపు సుమన్,మార్కెటింగ్ టీం సభ్యులు తాళ్లపల్లి రమేష్ గౌడ్,పాక నాగరాజు,రచ్చ కుమార్,రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి...

**-పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి**

**-ఎస్ ఎఫ్ ఐ .ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్**




తరంగాలు/పాలేరు ఆర్సీ:

విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ అన్నారు.గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెవిఆర్ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఎన్నిక జూనియర్ కాలేజీ కార్యదర్శి రాము అధ్యక్షుడి బబ్లు కమిటీ సభ్యులుగా.. ఇందు,అఖిల, సాదిత్, మధు, జైరాం,శ్రీరాం,మొత్తం 21 సభ్యులు తో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని,విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్,చేగువేరా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తోటి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని,ప్రజా పాలన అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గత ప్రభుత్వ విధానాల్ని కొనసాగిస్తుందని, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని అన్నారు. విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని అన్నారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనం అమలు చేయాలన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం. ఉమేష్, బోడ. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలనున్నాయి

**-ప్రధాన నాయకులపైన చర్యలు తప్పవు**

**-ఆధారాలతో సిద్ధమైన ఫైళ్లు**

**-రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

దీపావళి రాకముందే రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు.సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు.ఫోన్ ట్యాపింగ్,కాళేశ్వరం ప్రాజెక్ట్,ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన పాయింట్లలో ఈ చర్యలు ఉంటాయన్నారు.దీనికి సంబంధించి ఫైళ్లు పూర్తి సాక్ష్యాధారాలతో సిద్ధమయ్యాయని మంత్రి పొంగులేటి వివరించారు.సియోల్ నుంచి మరో 2 రోజుల్లో హైదరాబాద్ చేరేసరికల్లా చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.కేవలం కక్ష సాధింపులా గాక పూర్తిగా ఆధారాలతో చర్యలు ఉంటాయని,ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదన్నారు .తొందరపడి ఎటువంటి ఆధారాలు లేకుండా వెళ్లబోమన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు.ప్రజలు ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని భావించవద్దని,వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముఖ్యంగా ఫైళ్లు సాయంతో ముందుకు వెళ్లబోతున్నామని సంచలనాలకు మంత్రి తెరతీశారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నిత్యం కార్యకర్తలతోటే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా.

**-ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**




తరంగాలు-నర్సింహులపేట
నిత్యం కార్యకర్తలు కార్యకర్తలతోటే ఉంటూ మీయొక్క వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.కొత్త పాత లేకుండా కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్స్ అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు పార్టీలో చురుకుగా చాకచక్యంగా పనిచేయాలని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఉండబడిన ప్రతి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగురవేయాలని తెలిపారు. ఇందులో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, తోట సురేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు,ఎండీ. మహబూబ్ ఖాన్, చల్ల మధుకర్ రెడ్డి, కడుదుల రామకృష్ణ శ్రీనివాస్ రావు అలవాల శ్రీను, దోమల యాదగిరి , ఉప్పలయ్య, యూత్




సభ్యులు చిర్ర సతీష్, పొన్నం శ్రీకాంత్, కాస యాకయ్య,నిమ్మల శ్రీను యువకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం మాట ఇచ్చాడు సాయంత్రానికి నెరవేర్చాడు

**కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
బుధవారం ఉదయం గవర్నమెంట్ హాస్పటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ సందర్శించి సమస్యలపై డాక్టర్లను ఆరా తీయగా "సిటీ స్కాన్" పని చేయకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని యుగంధర్ కి దృష్టికి తీసుకు రావడం జరిగింది. వెంటనే స్పందించి సాయంత్రం వరకు టెక్నికల్ టీం తో మాట్లాడి స్వీటీ స్కాన్ మిషన్ రిపేరు చేయించి అందుబాటులోకి తెచ్చారు. అంతే కాకుండా హాస్పిటల్లో అన్ని ఐ సి యు విభాగాల్లో ఏసి లు పని చేయడం లేదని సిబ్బంది యుగంధర్ దృష్టికి తీసుకు రావడంతో వారం రోజుల్లో అన్ని ఐసీయూ విభాగాలకు ఏసీ లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అడగగానే మానవతా దృక్పథంతో స్పందించి సహాయం చేసిన తుమ్మల యుగంధర్ కి హాస్పటల్ సిబ్బంది,రోగులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



తరంగాలు/కురవి:
కొరివి మండలం రామచంద్రపురం గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అధిక లోడు ఉన్న మీటర్లను తొలగించాలని తెలిపాడు.రైతులు నాణ్యమైన వైర్లను వినియోగించాలని, మోటారు కెపాసిటీ లను బిగించుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## డాక్టరేట్ పొందిన షేక్ ఖాసిం సాహెబ్ ని అభినందించిన సామినేని ఉదయభాను



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :
జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసిం సాహెబ్ తమిళనాడు రాష్ట్రం లోని అన్నామలై విశ్వవిద్యాలయం నుండి గురువారం నాడు జరిగిన 86వ స్నాతకోత్సవం నందు తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా షేక్ ఖాసిం సాహెబ్ ని హైదరాబాద్ లోని స్వగృహానికి ఆహ్వానించి డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రస్తుతం హైదరాబాద్ లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ పొందిన షేక్ ఖాసిం సాహెబ్ ను మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా కూడా అభినందించారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

**అన్నమయ్య జిల్లా మదనపల్లె**



తరంగాలు/ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో
ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలో జరిగింది. తలుక ఎస్సై హరిహర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కోళ్ల పెళ్ళి గ్రామం జగన్ కాలనీలో కాపురం ఉంటున్న వై స్వాతి(35) భర్తకు ఏడబాటుగా ఉంటూ జగన్ కాలనీలో అద్దె ఇంటిలో ఉంటుంది. కూలి పనులు చేసుకుంటూ తన ఇద్దరి పిల్లలను పోషించుకుంటుంది. భర్తతో ఏడబాటు, ఇంట్లో ఆర్థిక సమస్యల కారణంగా బాదుగ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కఠిన స్థలం వద్దకు చేరుకునే మృతదేహాన్ని పరిశీలించి, పంచనామ అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్(నంగారభేరి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందులాల్

**-నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్**




తరంగాలు -డోర్నకల్ ఆర్సి
లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందూలాల్ ని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా, చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం, ధూమ్డా తండాకు చెందిన, ఆంగోత్ చందులాల్, తెలంగాణ ఉద్యమం తో పాటు విద్యా రంగ సమస్యల పై,సామాజిక ఉద్యమంలో ముందుండి పోరాటం చేస్తూ, గిరిజన హక్కులకై పోరాటం చేస్తున్న అంగోత్ చందులాల్ నీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్, ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. నూతన అధ్యక్షులు చందులాల్ మాట్లాడుతూ 1997 లో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సంఘంలో పనిచేయడం సంతోషంగా ఉందని, లంబాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటానికి భవిష్యత్తులో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిలలో కమిటీలు పూర్తి చేయటం కొరకు కృషి చేస్తానని, సంఘంలో జాతి కోసం చురుగ్గా పనిచేసేవారు స్వచ్ఛందంగా ముందుకొస్తే వారికి బాధ్యతలు ఆయా స్థాయిలలో ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



# సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులు ఎంపీలు,మంత్రుల భేటీ

**-ఉభయ జిల్లాలకు చెందిన పలు రైల్వే సమస్యలపై చర్చ**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:
సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులు మంత్రులు ఎంపీలు భేటీ అయ్యారు. రైలు నిలయం లో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే రైల్వే అధికారులు,పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి పాల్గొన్నారు.రఘురాం రెడ్డి తమ పార్లమెంట్ పరిధిలోని ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రతిపాదించిన డోర్నకల్ టు మిర్యాలగూడ రైల్వే లైన్ మరియు డోర్నకల్ టు గద్వాల రైల్వే లైన్ ఖమ్మం జిల్లా ప్రజలకి మరి ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు అన్యాయం జరుగుతుంది అని వాదించారు.ఈ ప్రాంత రైతులు ఇప్పటికే ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారులు 365ఏ 365 బి మరియు నాగపూర్ అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే సీతారామ లెఫ్ట్ కెనాల్ భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లాంటి ప్రాజెక్టులకు తమ భూమిని దారా దత్తం చేశారు.డోర్నకల్ టు విజయవాడ 3వ రైల్వే లైన్ కూడా ప్రారంభమైంది. దీనికి తోడుగా డోర్నకల్ టు మిర్యాలగూడ వయా పాపటపల్లి రైల్వే లైన్ అవసరం ఇంతవరకు ఉపయోగపడుతుంది అని సమీక్షించాల్సిందిగా కోరారు. ఈ రైల్వే లైన్ వల్ల పేద మధ్యతరగతి సన్నకారు రైతులు తమ భూమిని కోల్పోవడం తప్ప గొప్పగా ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారు.ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అవసరం ఉన్న డోర్నకల్,మన్నెగూడెం,దఅబ్బాయి పాలెం,మరిపెడ మోతే ద్వారా విష్ణుపురం అనగా మిర్యాలగూడెం వరకు రైల్వే లైన్ వేయాలని రఘురామిరెడ్డి గట్టిగా ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనకి వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపారు. రఘురాం రెడ్డి తమ ఈ ప్రతిపాదనను సంబంధిత అధికారులతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి కూడా తెలియజేసి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా పాలేరు రైతులని కాపాడాల్సిందిగా కోరారు.ఈ ప్రతిపాదిత రైల్వే లైను అవసరమైన డోర్నకల్, మరిపెడ, మోతే నుండి విష్ణుపురం వరకు నిర్మించాలని ప్రతిపాదించారు.ఈ కొత్త ప్రతిపాదిత రైల్వే లైన్ వరంగల్ మరియు సూర్యాపేట నల్గొండ జిల్లా వాసులకి ఎంతో ఉపయోగపడుతూ ప్రభుత్వానికి అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ల్యాండ్ ఎక్విజేషన్ ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియజేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి**
**-పాలలో కొవ్వు శాతం పెంచేందుకు,వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి**
**-ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం/ఎర్రుపాలెం :** ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు,లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం,పాల రవాణా ఎలా జరుగుతుంది,లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,... డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని,మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు.మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని,సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను,దపాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని,అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు.టీచర్ల భర్తీ జరిగిందని,ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని,ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె.వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**
**-172 సీట్లకు గాను గురువారం నాటికి 53 సీట్లు ఖాళీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని,ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని,మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై,6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా,53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు,ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి.అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ,ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు,రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చ్యువల్ వెరిఫైయర్ (మెకానికల్),అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో,బోనఫైడ్ సర్టిఫికెట్,కుల ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డ్)ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని,ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చెన్నారావుపేట మండలంలో కేంద్ర బృందం పర్యటన



**తరంగాలు/చెన్నారావుపేట:** చెన్నారావుపేట మండలం ఎల్లయ్య గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లీవుడ్ మానిటరింగ్ టీం సుబ్రహ్మణ్యం రెడ్డి, జయప్రకాష్ లు గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏ విధంగా వినియోగించుకుంటున్నారని, గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను,అడిగి తెలుసుకున్నారు. ఎల్లయ్యగూడెం, లింగాపురం లో పర్యటించిన టీం సభ్యులు మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు,బీమా సేవలు,గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే ముచ్చటించారు .కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు,వారు ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని,మానవీయ కోణంలో ఒకరి కోసం అందరూ సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పూర్తిస్థాయిలో సాధించడంలో సంఘాల మహిళలు క్రియాశీలకంగా పనిచేసారని కొనియాడారు. గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్,ఎమ్ఐ ట్యాంక్ బండ్ కార్యక్రమాలు, ఎస్సారెస్పీ కెనాల్, ఆయిల్ ఫామ్ లను ఫీల్డ్ విజిట్ చేసి తెలుసుకున్నారు.మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు.రెండు గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో, చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు మానవీయ కోణంలో మరిన్ని అద్భుత విజయాలుసాధించాలని, అధికార బృందం ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది మంచి సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయేరోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి శ్రీవాణి,డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, సుజాత, మంజుల, కట్టయ్య,ఉపాధి హామీ సిబ్బంది, సురేందర్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వివోఏలు రెండు గ్రామాలలో గ్రామాట్కక్య సంఘం అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డులో సిద్ధమౌతున్న దీపావళి మందులు




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :** జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్డు మార్కెట్ యార్డు లో ప్రభుత్వ అనుమతులతో దీపావళి మందులను అమ్మకం కోసం శ్రీదేవి ఫైర్ వర్క్స్ షాపు సిద్ధంగా ఉంది.శ్రీదేవి ఫైర్ వర్క్స్ దీపావళి మందుల షాపు లో స్టాండర్డ్ క్రాకర్స్, టపాసులు పలు అధునాతన దీపావళి మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్క క్రాకర్స్,మందులను నాణ్యతే కాకుండా ప్రజలకు అందుబాటు ధరలకు అమ్మడం జరుగుతుందని వారు తెలియజేశారు.పట్టణం, నియోజకవర్గంలోని ప్రజలు దీపావళి పండుగను చేసుకునే వారు క్రాకర్స్ మరియు మందులను ప్రతి ఒక్కరు షాపుకు విచ్చేసి కొనుగోలు చేసుకొని పండుగ సంబరాలను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని శ్రీదేవి ఫైర్ వర్క్స్ నిర్వాహకులు తెలియజేశారు.

# కురవిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన..





**తరంగాలు/కురవి:** మండల కేంద్రంలో ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన లభించింది.ఈ వైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ బి అశోక్ కుమార్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి దీప్తి పాల్గొని 140మందికి బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్యశిబిరానికి హాజరయిన వారందరికి ఉచితంగా మందులను కూడా అందజేశారు.మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ.. ఉచిత మేగా వైద్య శిభిరంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి,అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు,సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి,కోశాధికారి సిద్దార్థ్, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, స్థానిక ప్రముఖులు నూతక్కి నరసింహారావు, వద్దుల సురేందర్ రెడ్డి, మేక దామోదర్ రెడ్డి, సంగెం భరత్, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, దుడ్డెల వినోద్, సంగెం హర్షిత్, శ్రీనివాస్, ఆమెడ మల్లిఖార్జున్, దైదభద్రయ్య, కిన్నెర మల్లయ్య, మిర్యాల లచ్చయ్య, గంగరబోయిన రఘు, పిడమర్తి ప్రశాంత్‌లి తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాకు మంత్రి తుమ్మల

**మలేషియా ఆయిల్ ఫామ్ తోటను సందర్శించిన మంత్రి తుమ్మల**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** 3 రోజుల పర్యటనాలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియాను సందర్శించారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగు విధానంపై మరింత అధ్యయనం కోరుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్యటనకు వెళ్లారు.ఆయిల్పామ్ సాగు వి ధానం,నూనె గింజల ఉత్పత్తి... తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియా బయలు దేరివెళ్లారు.మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు.ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్పామ్ ప్రాజె క్టును మరింత విజయవంతం చేయటానికిగాను తీసుకోవాల్సిన చర్య లపై ఆయన అధ్యయనం చేయనున్నారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా,అధికా రులు సరోజిని,ఓఎస్టీ శ్రీధర్లు మంత్రితో పాటు వెళ్లారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనివర్ నాయకులు తిప్పని లక్ష్మి నారాయణ



**తరంగాలు/నల్లబెల్లి :**
నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనివర్ నాయకులు తిప్పని లక్ష్మి నారాయణ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్,మండల కార్యదర్శి జెట్టి రామూర్తి, నాయకులు మాజీ ఎంపీటీసీ గుండాల రాజకొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ వడ్లురి రమేష్, మాజీ విద్యాకమిటి చైర్మన్ కోడూరు రాయసాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ చేప పిల్లలను నాణ్యతతో తీసుకోవాలి


**ముదిరాజ్ మహాసభ వరంగల్ యూత్ కన్వీనర్ కాట కుమారస్వామి..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో చేప పిల్లల పంపిణీ గత సంవత్సరం ముదిరాజులకు గత ప్రభుత్వ టెండర్లు 25 ఎంఎం పిల్లలు పంపిణీ చేశారు.ప్రశ్నించిన నాపై అక్రమ కేసులు పెడతామని బెదిరించిన వారిపై గతంలో కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ మత్స్యశాఖ కార్యాలయంలో కంప్లీట్ చేయడం జరిగింది.దానిపై అనేక వినతి పత్రాలు కేసులు వేసాము.ముదిరాజులను ఆర్థికంగా కల్తి చాపలతో నష్టపోయాం బురక చాపల తో అనేక నష్టాల పాలై తన జీవనాధారం కులవృత్తులపై ఆధారపడుతున్న వారిపై అనేక తీరని నష్టం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం మనకు సబ్సిడీ అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అవినీతి జరగకుండా చూసుకోవాల్సింది ప్రతి పౌరుని హక్కు అని అన్నారు.మండల అధికారులు ఎంపీడీఓ సమక్షంలో చేప పిల్లలు పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.ఏమైనా అవకతవకలు జరుగుతే పూర్తి బాధ్యత ప్రభుత్వాకి తెలియపరచాల్సిన బాధ్యత మత్స్యశాఖ డీఎఫ్ఓ ,కి ఫోన్ చేసి టెండర్ సైజు పిల్ల ఎంత పరిమాణం ఉండాలి.రెండు కుంటలకు రిజర్వాయర్ ప్లస్ పెద్ద చెరువులకు 80 ఎమ్ ఎమ్ (1 రూపాయి 50 పైసలు) సైజు ఉండాలి చిన్న కుంటలకు 35 ఎం ఎం సైజు( 65 పైసలు ఉండాలి) అంతకన్నా తక్కువ ఉన్నట్లయితే తీసుకోకండి ప్రభుత్వాన్ని బదనం చేయకండి అని, మీ దగ్గరలో స్కేల్ సహాయంతో కొలమానం చేసుకోండి అంటూ వివరణ ఇచ్చారు. ప్రభుత్వాలు మనకు కేటాయించిన పూర్తి సబ్సిడీ చేప పిల్లలను తీసుకోవాలి. గతంలో మోసపోకుండా స్కేల్ పరిణామంతో లెక్క చూసుకోవాలి.ముఖ్యంగా బుర్కక చేపలు గమనించి తీసుకోవాల్సిన బాధ్యత మన ముదిరాజులది,మన ఐక్యత లోపం వలన ఇలా మోసం చేస్తూ ఉన్నారు ఇకనైనా ముదిరాజులు తమ యొక్క బాధ్యతగా ప్రశ్నించి చేపలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు...

**-ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని,కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు అన్నారు.గురువారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయుచర్ ఉండాలని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మన్ మర్నేనీ రవీందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజి రెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకెపి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి.

**-మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న**



**కురవి/తరంగాలు:**
ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25 భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు.గురువారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ..ఈనెల 25 నుంచి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని,అదేవిధంగా పాదయాత్రలో భాగంగా వచ్చే నెల 2న ఎడ్జెర్ల కురవి, మహబూబాద్ లో జరుగు పాదయాత్రకు మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ కార్యదర్శి డబ్బేటి శంకర్,మండల సహాయ కార్యదర్శి కామెండ్ల ఆనందం,జిల్లా కార్యవర్గ సభ్యులు కలుగుర నాగరాజు,కొరవి గ్రామ కార్యదర్శి బూరుగుల కృష్ణ,గ్రామ అధ్యక్షులు బూరుగుల ఉపేందర్,మాల మహానాడు నాయకులు దెబ్బేటి నారాయణ,బేతమల్ల నారాయణ, బూరుగుల వీరభద్రం,గండమాల రాజు, గండమాల రోశయ్య,కామిండ్ల వీరన్న,గాజుల వీరన్న, కమటం నాగేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్,బేతమల్ల సహాదేవ్,గండమాల వీరన్న,గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం....





**-రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది....**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు....**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు తెలిపారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సొసైటీ పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు, అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలు మరియు పాక్స్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మర్నెని రవీందర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, పాక్స్ చైర్మన్ కౌడాగాని రాజేష్ కన్నా, డైరెక్టర్లు,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామ పెద్ద చెరువులో టేస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,ముదిరాజ్ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు.ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, టేస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి



రాజిరెడ్డి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,నాయకులు పోశాల వెంకన్న గౌడ్,ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, ఫిషర్స్ అధికారుల తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోతలు మొదలైన కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



తరంగాలు, ఆలేరు ఆర్సీ : ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనే గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నేను అడుగుతున్నాను ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకునే మాటలు వింటే సిగ్గు అనిపిస్తుంది ఇది కేవలం రైతులకు ద్రోహం చేస్తున్నట్లు వంటి ప్రభుత్వం కేవలం రైతులను మోసం చేస్తున్నట్టు వంటి ప్రభుత్వం ఎందుకంటే ఇవాళ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఏర్పాటు చేయలేదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతోని ప్రైవేట్ వ్యక్తులు ప్రతి ఒక్క క్వింటాలుకు 18 నుండి 2000 వరకు కొనుగోలు చేస్తున్నారు 200300 వరకు కొనాల్సిన ధాన్యాన్ని ఇవ్వాలా మిల్లర్ల తోని కుమ్మక్కై ప్రభుత్వం ఇవాళ ప్రైవేట్ వ్యక్తులతోని 1800 కు కొనుగోలు చేస్తున్నారు ప్రతి కింటాకు 400 రూపాయలు ప్రతి రైతు నష్టపోతున్నాడు మరి అదే కాకుండా 500 రూపాయల బోనస్ ఇస్తానన్న మాట తప్పి ఇవాళ 500 రూపాయలు సన్నావులకే ఇస్తామంటున్నారు ఇవాళ టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ ఉన్నది ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ అన్ని రకాల వడ్లకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము ఇక్కడ చూస్తే రైతు బంధు రాక ఇబ్బంది పడుతున్నారు రైతు రుణమాఫీ సక్రమంగా జరగలేదు. రైతు బీమా రాలేదు అయినప్పటికీ ఇవాళ మంత్రులు ముఖ్యమంత్రులు విదేశీ విహారయాత్రలకు వెళ్లి ఇవాళ సుఖపడుతున్నారు రైతుల కష్టాలు చూసి పట్టనట్టు ఉన్నారు అదే చూస్తే బాధ అనిపిస్తుంది గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రైతు రుణమాఫీ అయింది రైతుబంధు వచ్చింది రైతు బీమా వచ్చింది రైతులంతా కూడా అద్భుతమైన జీవితం గడిపినారు కానీ ఇవాళ రైతు ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుంది కచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉన్నాను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనాలని 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉన్నా అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-కూరెళ్ళ, పుల్లాయగూడెం, పల్లెర్ల, లింగరాజుపల్లి గ్రామాల్లో**



తరంగాలు, ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో గురువారం రోజు పిఎసిఎస్ ఆత్మకూరు(ఎం)సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూరెళ్ల, పుల్లయిగూడెం, పల్లెర్ల, లింగరాజుపల్లి వరి ధాన్యం కేంద్రములను పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చేర్మెన్ గంధమల్ల జహంగీర్, డైరెక్టర్స్ నార్కట్ పల్లి మల్లమ్మ,పుట్ట నిర్మల,తండ నర్సింహా,కూరెళ్ల శ్రీరాములు, వనం యాదయ్య, నాయకులు భాషబోయిన పాపయ్య యాదవ్, భాషబోయిన సత్య నారాయణ, ఎండీ మౌలానా,మాలి శంకర్ రెడ్డి, పుట్ట నర్సిరెడ్డి, భాషబోయిన నవీన్, సీఈఓ యాస కిరణ్ రెడ్డి, సిబ్బంది బిక్షపతి, నరేష్,రైతులు పాల్గొన్నారు.

## పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిన పాల సంఘం అధ్యక్షులు



తరంగాలు, ఆలేరు ఆర్సీ : మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా పాల్గొన్న చైర్మన్లు అందరూ మాట్లాడుతూ పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరడం జరిగినది. మరియు పాల బిల్లులను ప్రతి 15 రోజులకు ఒకసారి వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగినది.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి, తగ్గించిన పాల ధర విషయంలో నిర్ణయం చెబుతామని మాట ఇవ్వడం జరిగినది. పాల బిల్లులు కూడా త్వరగా వచ్చే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్లు సందిల భాస్కర్ గౌడ్, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒగ్గు బిక్షపతి, సతీష్ రెడ్డి, రంగయ్య, ఏమ్మా వెంకటేష్, రామిడి బాబు రెడ్డి, బీదరబోయిన రవి, నాగరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన జర్నలిస్టులు



తరంగాలు/ తొర్రూర్.... ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని గురువారం వర్కింగ్ జర్నలిస్ట్ పంతం సురేందర్, సహచర జర్నలిస్టులు, వేల్పుల మహేష్ వీరాంజనేయులు పల్లె దేవేందర్ వేల్పుగొండ రమేష్, హైదరాబాదులోని ఆమె స్వగృహంలో కలిసి, ఝాన్సీ రెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా, సంఘటన జరిగిన విధానాన్ని ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల తర్వాత తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తానని, అప్పటివరకు ఎవరు అధైర్యపడవలసిన పని లేదన్నారు. డాక్టర్ల సలహా మేరకే తను హైదరాబాదులో, ఆమె నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నానని, తెలిపారు. ఎన్ని బాధలు ఎన్ని కష్టాలు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తప్పకుండా తీర్చుకుంటానని ఆ దేవుడు ఆశీస్సులతో త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆత్మకూరు(ఎం)మండలంలో బిజెపి నూతన సభ్యత్వ నమోదు

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో**
**-పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహాడు గ్రామాల్లో**



తరంగాలు,ఆత్మకూరు(ఎం) : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహాడు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు(ఎం)బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి, భూతు అధ్యక్షులు మక్కా లింగయ్య, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కడకంచి మల్లయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తరంగాలు, ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి5 సీఈఓ కడకంచి వెంకటేష్ తండ్రి పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కడకంచి మల్లయ్య దశదినకర్మలో పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర గౌడ సంఘం నాయకులు గనగాని మల్లేష్ గౌడ్,తిమ్మాపురం మాజీ సర్పంచ్ కోస్న కిష్టయ్య, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ అంగడి సంతలో ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలనే సంకల్పంతో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ ములుగు వారి సమన్వయంతో ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అద్యక్షతన స్పందన జానపద కళారంజని వారి చే కళాజాత నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పల్లె పల్లె గడప గడప ప్రచారం చేపడుతూ, ప్రతి ఒక్కరికి తెలియపరచి అవగాహన ఉంటే చాలా మేలు జరుగుతుందని కళాకారులచే అలరించే ఆటాపాట లతో అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎవరైనా వివక్ష చూపితే చట్టం 2017 ప్రకారం వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏదైనా సమాచారంకై టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు సూచనలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి, సరోజన, యాకయ్య, జ్యోతి, చిట్టెమ్మ, పాజిటివ్ నెట్ వర్క్ సూర్య, కళాకారులు పోలేపక రమేష్, వేంకటాద్రి, రవి, రాజేందర్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డ్ లో అంగిడి ఆంజనేయులు చేయూత



తరంగాలు,ఆలేరు ఆర్సీ : ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు కి చెందిన దాసరి ఏసుమణి తండ్రి గంగరాజు,వయస్సు 15 సంవత్సరాలు, అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు వెళ్లి వారిని పరామర్శించి వారికి 5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ , సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు,తూర్పటి అబ్బులు ,వార్డ్ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్,గజరాజు ప్రకాష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగి రంజిత్, పాండు, గణేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కంఠమహేశ్వర గుడికి కొండ్రెడ్డి శ్రీవాణి-రవీందర్ రెడ్డి రూ.12,216 విరాళం




తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం: కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో గౌడ కంఠమహేశ్వర గుడి నిర్మాణానికి ధనసరి గ్రామ మాజీ సర్పంచ్,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి 12,216 రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గుడి నిర్మాణానికి తన వంతుగా సహాయం అందజేయడం జరుగుతుందని,ఆ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోతి బలజగన్ గౌడ్,గంధసిరీ వెంకటేశ్ గౌడ్,నలమస సందీప్ గౌడ్,గంధసిరీ నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## దామరచర్ల రైల్వే గేట్ 3 రోజులు మూసివేత



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి దామరచర్ల సమీపంలోని రైల్వే గేటు మూడు రోజుల పాటు మూసివేస్తున్నారు . విష్ణుపురం నుండి కొండ్రపోల్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ మరమ్మతుల కారణంగా దామరచర్ల సమీపంలో ఉన్న రైల్వే గేట్ గురువారం నుంచి 3 రోజులు వరకు రైల్వే అధికారులు మూసి వేస్తున్నారు.ఈ మార్గం గుండా తాళ్ళవీరప్పగూడెం ,పవర్ ప్లాంట్ ,వీర్ల పాలెం లకు వెళ్లే వారు వాడపల్లి వద్ద గల ఆర్టీఏ చెక్ పోస్ట్ వయా ఇర్కిగూడెం మీదుగా వెళ్లాల్సివుంది.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




తరంగాలు, ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తొర్రి హరికృష్ణ కుమారుడు మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ర్యాకల శ్రీనివాస్. వారితోపాటు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.